
సూర్య
18 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 27 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

## పొలతల మల్లేశ్వరునికి ముత్యాల తలంబ్రాలు సమర్పించిన కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



**పెల్లిమర్రి, మేజర్ న్యూస్ :** పెల్లి మర్రి మండలం గంగనపల్లె పంచాయతీ లోని పొలతల మల్లేశ్వరుని కళ్యాణం కన్నుల పండుగగా మారు మోగిన శివపార్వతుల నామస్మరణతో పొలతల మల్లేశ్వరుని పుణ్యక్షేత్రం శివ పార్వతుల కళ్యాణంనకు పట్టు వస్త్రాలు-ముత్యాల తాళంబ్రాలుపుత్తా కుటుంభ సమేతంగాటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి సతీమని పుత్తా సరళమ్మ,కమలాపురం శాసన సభ్యులు పుత్తా చైతన్య రెడ్డి సమర్పించారు. అనంతరం స్వాములవారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగను మిగతా 2లో





## పరమశివుని సేవలో చమర్తి

- -శివరాత్రి సందర్భంగా పలు ఆలయాల దర్శనం
- -నియోజకవర్గ వ్యాప్తంగా శివాలయాలలో ప్రత్యేక పూజలు
- -ప్రజలతోపాటు ప్రభుత్వం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష
- -పలుచోట్ల అన్నదానాలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ముక్కంటి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం కూడా ప్రజాసేవలో ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రజలకు మంచి చేసేలా, అందుకు కావలసిన ధైర్యం, అవకాశాలను ఆ పరమశివుడు కల్పించాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు శివరాత్రి సందర్భంగా పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా హత్యరాలలోని శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి వారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజంపేట పరిసర ప్రాంతాలలోని అనేక దేవాలయాలను దర్శించి ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమశివుడి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని చమర్తి ఆకాంక్షించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తి స్థాయిలో అందుతున్నాయన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ,సౌభాగ్యాలతో శోభాయానంగా వెలుగొందాలని తెలియజేశారు. అంతకుముందు మహాశివరాత్రి పురస్కరించుకుని ఊటుకూరు, మందపల్లె శివాలయాలను మిగతా 2లో





## హత్యరాలలో హరోం హర



-చేతులెత్తేసిన అధికారులు -శివ భక్తుల ఆర్తనాదాలు -ఇష్టారాజ్యంగా దర్శనాలు

-వేలంపాట సొమ్ములు తప్ప భక్తుల బాధలు పట్టించుకోని అధికారులు,,,

-తాగునీటి కోసం అష్ట కష్టాలు -దర్శనం కోసం యుద్ధాలు -అధికారులపై భక్తుల ఆగ్రహం

-దర్శనం చేసుకోకుండానే అసంతృప్తితో వెనుదిరిగిన భక్తులు

రాజంపేట నియోజకవర్గ పరిధిలో అత్యంత ప్రసిద్ధి చెందిన హత్యరాల త్రేతేశ్వర స్వామి సన్నిధిలో శివరాత్రి సందర్భంగా దర్శనానికి వచ్చిన భక్తులకు స్వామి దర్శనం కంటే నరకం ఎలా ఉంటుందో అధికారులు ప్రత్యక్షంగా చూపించారు. అసలు ఒక విధానం, ఒక పద్ధతి లేకుండా ఫ్రీ దర్శనం, వంద రూపాయల దర్శనం, వీఐపీ దర్శనం అంటూ ఏర్పాటుచేసి భక్తులకు ప్రత్యక్ష నరకం చూపించారు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** హత్యరాల శివరాత్రి వచ్చిందంటే చాలు ఈ పుణ్యక్షేత్రంలో శివ భక్తుల తాకిడి అంతా ఇంత కాదు. మరి అలాంటి భక్తుల తాకిడిని మిగతా 2లో



## శివన్నామస్మరణతో మారుమోగిన శివాలయాలు

**ఖాజీపేట మేజర్ న్యూస్:** హిందువుల ముఖ్యమైన పండుగల్లో మహా శివరాత్రి ఒకటి. ఏటా మాఘమాసంలో కృష్ణ పక్షం లో వచ్చే చతుర్దశిని మహా శివరాత్రిగా జరుపుకుంటాం. ప్రతి నెలా కృష్ణ చతుర్దశి నాడు మాస శివరాత్రి వస్తుంది . కానీ మాఘమాసంలో వచ్చే మాస



శివరాత్రే మహా శివరాత్రి . మాఘమాస కృష్ణపక్ష చతుర్దశి రోజు అయిన ఈ శివరాత్రి నాడు చంద్రుడు ఆరుద్ర యుక్తుడై ఉండగా శివపార్వతుల కళ్యాణం జరిగిందని శివపురాణం ఉవాచ. మహాశివరాత్రి పర్వదినాన్ని అత్యంత విశిష్టమైనదిగా, పరమ పవిత్రమైనదిగా భావిస్తారు. శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్నీ నశిస్తాయని, ముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. మహాశివరాత్రి పర్వదినాన ఖాజీపేట మండలంలో నాగనాదేశ్వర కోనలోని పరమశివునికి మరియు అగ్రహారం గ్రామంలోని పురాతన శివాలయం లోని శివునికి వేకువజామునుండే, అభిషేకాలు మొదలయ్యాయి. లింగాష్టకం, శివ పంచాక్షరి, రుద్రాభిషేకం నిర్వహించారు.భక్తుల శివనామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి. భక్తుల పాలిట కల్పతరువు అయిన శివునికి ఈ శివరాత్రి విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరిపారు. మిగతా 5లో

## గంగమ్మ జాతరలో భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలి

-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, మేజర్ న్యూస్:** అనంతపురం శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్నిఏర్పాట్లు చక్కగాచేపట్టాలని రాష్ట్ర రవాణా,యువజన క్రీడశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి మిగతా 2లో



# సైబర్ సెక్యూరిటీలో ఉత్తమ పద్ధతులపై మిట్స్‌లో అవగాహన కార్యక్రమం

– హాజరైన డి.ఎక్స్.సి లీడ్ సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్ డాక్టర్ పి.గురురాజ్






**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ విభాగం వారు (ఏఐ అండ్ ఎంఎల్) ఆన్‌లైన్ భద్రత కోసం తాజా సైబర్ బెదిరింపులు మరియు సైబర్ సెక్యూరిటీ ఉత్తమ పద్ధతులపై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని (డి.ఎక్స్.సి) టెక్నాలజీలో లీడ్ సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్‌డాక్టర్‌పి.గురురాజ్‌పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫిషింగ్ దాడులు, పాస్‌వర్డ్ నిర్వహణ,సురక్షిత బ్రౌజింగ్ అలవాట్లు మరియు డేటా రక్షణ వ్యూహాలు వంటి కీలకమైన అంశాలపై ఆయన విద్యార్థులకు అవగహన కల్పించారు. సైబర్ దాడుల ప్రమాదాలు పెరుగుతున్నందున,వ్యక్తులు వారి వ్యక్తిగత మరియు వృత్తి పరమైన డేటాను రక్షించుకోవడానికి జ్ఞానాన్ని సమకూర్చడంలో ఇటువంటి వర్క్‌షాప్‌లు చాలా అవసరమన్నారు. వ్యాపారాలు వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న సైబర్ దాడులకు, సున్నితమైన డేటాను రక్షించడానికి సైబర్ ప్రమాదాలను తగ్గించడానికి అవసరమైన జ్ఞానం సాధనాలతో ఉద్యోగులు, వ్యాపారాలు కమ్యూనిటీ సభ్యులను సన్నద్ధం చేయడం ముఖ్య లక్ష్యంగా విద్యార్థులు మెదగాలని ఆయన అన్నారు. డేటా ఉల్లంఘనలకు మానవ తప్పిదం ప్రధాన కారణాలలో ఒకటిగా ఉందని,ఫిషింగ్ దాడులు,రాన్సమ్‌వేర్ మరియు సోషల్ ఇంజనీరింగ్ స్కామ్‌లు మరింత అధునాతనంగా మారాయని ఆయన అన్నారు. ఫిషింగ్ ఇమెయిల్‌లను గుర్తించడం,బలమైన పాస్‌వర్డ్‌లను సృష్టించడం మరియు పరికరాలను భద్రపరచడంపై విద్యార్థులకు శిక్షణ అందించారు. సైబర్ సెక్యూరిటీ ఇకపై కేవలం ఐటీ సమస్య కాదని,ఇది వ్యాపార అత్యవసరమని,సైబర్ బెదిరింపులు అభివృద్ధి చెందుతున్నందున, ఇలాంటి చౌరవలు డిజిటల్ యుగంలో సమాచారం అప్రమత్తంగా ఉండటం చాలా అవసరమని,సరైన జ్ఞానం మరియు సాధనాలతో,వ్యక్తులు మరియు సంస్థలు సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ఆటుపోట్లను తిప్పికొట్టగలవన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీ.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ పద్మ,కో – ఆర్డినేటర్ గీతాంజలి,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పర్వదినాన హెల్పింగ్ మైండ్స్ సేవలు

– మల్లయ్యకొండకు విచ్చేసిన భక్తులకు మజ్జిగ పంపిణీ



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తంబళ్లపల్లి మల్లయ్య కొండకు కాలినడకన విచ్చేసిన భక్తులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా మహాశివరాత్రి నాడు మజ్జిగ పంపిణీ నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలతోపాటు ఆధ్యాత్మికతను పెంచుతూ కార్యక్రమాలు చేస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలు ఆదర్శనీయమని కొండకు విచ్చేసిన భక్తులు కొనియాడారు. అనంతరం హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం వేళ శివ భక్తులకుమజ్జిగపంపిణీచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఆ పరమశివుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపైన ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు పురుషోత్తం,దినకర్ బషీర్, తుపాకులశివ,పవన్,బాచి,రెడ్డి,జగదీష్,శివ,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

భక్తులను ఆకట్టుకున్న చిన్నారుల కోలాటాలు



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలం మునక ప్రాంతాలైన కుడమలూరు,బందారుపల్లి గ్రామాల నడుమ కొండపై అతి పురాతనంగా వెలిసిన శ్రీ కామాక్షమ్మ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వాహకులు గుడి. శ్రీనివాసులు, గుడి. వెంకటరమణ ఆలయ అర్చకులు ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ( బాలుస్వామి) ఆధ్వర్యంలో మల్లేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు, శివపార్వతుల కల్యాణము, అన్నదాన కార్యక్రమం, చిన్నారుల కోలాటాలు, భరతనాట్యం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు మహన్యాసము, నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు ఆలయ ప్రవేశం కల్పించి మహా నివేదన మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగము చేయడం జరిగింది. అనంతరము అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి నియోజకవర్గ పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి. జగన్మోహన్ రాజు ఆహ్వానితులయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గ్రామస్తుల ఆధ్వర్యంలో పార్లమెంట్ అధ్యక్షునికి పూలమాలలతో శాలువాతో సత్కరించి బాణాసంచాలతో, డప్పులతో ఆలయంలోకిసాదరఆహ్వానం పలికారు. అనంతరం ఆయన ఆలయంలోకి వెళ్లి ఆయన గోత్రనామాలతో మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్నారు. ముందుగా అర్చకులు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో కనక భూషణ పుష్ప మాలికలతో అద్భుతంగా అలంకరించి కల్యాణోత్సవానికి ముస్తాబు చేసిన కళ్యాణ వేదిక పై ఆసీనులను గావించారు. స్మార్త ఆగమం ప్రకారం గణపతి పూజ, ఆలయ స్వస్తి పుణ్యావాచనము,స్వామివారికి నూతన యజ్ఞోపవీత ధారణ, జిలకర బెల్లం లగ్నఘట్టం, కంకణ పూజ, మధుపర్కము, కన్యాదాన మహా సంకల్పము, స్వామి అమ్మవార్ల యొక్క వంశవృక్ష ప్రకరణము, మహా కలశపూజ, మాంగల్య పూజ, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. కళ్యాణ





ఘడియలు సమీపిస్తుండటంతో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు సృష్టి, స్థితి ,లయ, కారకుడు పరమేశ్వరుని పావనమైన కరముల స్పర్శతో జగజ్జనని ఆదిపరాశక్తి పార్వతీదేవి మెడలో వివిధ ప్రాంతాలనుంచికళ్యాణానికిహాజరైన భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా మాంగళ్య దారణ గావించారు. మహాశివరాత్రి పర్వదినం నాడు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు తండోపతండాలుగా అధిక సంఖ్యలో పురాతనమైన శివాలయానికి తరలివచ్చి కళ్యాణంలో పాల్గొని కనులారా తిలకించి మంత్ర ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా శివనామస్మరణతోమార్మోగింది. పర్వదిన సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిన్నారులచేకోలాటాలు,భరతనాట్యం నిర్వహించారు. భక్తిరసనృత్యాలు ఆలయానికి వచ్చిన భక్తులకు కనువిందుచేసింది. ఏదిఏమైనప్పటికీ మహా శివరాత్రి పర్వదినం వేడుకలు కామాక్షమ్మ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆకాశాన్నంటాయని చెప్పాలి.

# అగ్నికి అరటిపంట ఆహుతి

ఆదుకోవాలంటున్న మహిళా రైతు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండల పరిధిలోని జాగవారిపల్లి సమీపంలోని జాతీయ రహదారిని అనుకుని ఉన్న మహిళా రైతుపంటఅగ్నికి ఆహుతి అయింది. జాగువారి పల్లికి చెందిన గుడిసె సావిత్రమ్మ తనకున్న ఒకటిన్నర ఎకరాలోఅరటిపంటసాగు చేసేందుకు అరటి పిల్లలను ఏర్పాటు చేస్తుంది. అయితే బుధవారం నాడు అను హ్యంగా పంట అగ్నికి ఆహుతి కావడంతో మహిళా పేద రైతు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని, జరిగిన నష్టపరి హారానికి చేయూతనందించాలని మహిళా రైతు కోరుతున్నారు.

# జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అన్నదానం



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్:** రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుచమర్తిజగన్మోహన్ రాజు సహకారంతో, రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి జగదభి పాండురాజు ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం హత్యరాల త్రేతేశ్వర స్వామి సన్నిధిలో శివరాత్రి సందర్భంగా వచ్చిన దాదాపు 5 వేల మంది భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కంటి భక్తులకు అన్న ప్రసాదం అందించడం ఎంతో ఆనందంగా ఉందని, పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సహకారంతో దిగ్విజయంగా ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా భక్తులకు అన్న ప్రసాదం అందించడం తమ అదృష్టమని జగదభి పాండురాజు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా స్వామివారి భక్తులకుతమసేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని, శివయ్య ఆశీస్సులతో ప్రతి భక్తిని ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు.



# శివరాత్రి వేళ బండెన్నస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు


– శివనామస్మరణతో మార్మోగిన గూగూటికోన – మెరుగైన సౌకర్యాలు కల్పించిన పగడాల లక్ష్మీపతి స్వామి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం, బీరంగి పంచాయతీలోని గూగుటికోన శివనామ స్మరణతో మార్మోగింది. ఇక్కడ వెలసిన బండెన్న స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. బుధవారం మహాశివరాత్రి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, ఆలయ పీఠాధిపతి,ఆలయ పూజారి అయినా శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి మాట్లాడుతూ ప్రతి ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా అన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంతో పాటు కర్ణాటక నుండి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తార న్నారు. ఈ ఏడాది మరింత బ్రహ్మాండంగా శివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నా మన్నారు.



ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మొత్తం 251 దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. రాత్రికి శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నా మన్నారు. అదేవిధంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శివరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం ఆనందంగా ఉందన్నారు. భక్తులు ఈ కార్యక్రమాలు తిలకించి, స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పగడాల లక్ష్మీపతి స్వామి వారి పగడాల కుటుంబ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇంజనీరింగ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, జేఎన్టీయూ యూనివర్సిటీ విడుదల చేసిన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ యూనివర్సిటీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎస్. సన 92 శాతంతో మొదటి ర్యాంకు , కే యోగ దీపిక 90.4 శాతం తో రెండవ ర్యాంకు ఎస్. సామియా 89.7 శాతం తో మూడవ ర్యాంకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో యు. తపస్విని 89.5 శాతంతో మొదటి ర్యాంకు, పి . లక్ష్మీదేవి 83.8 శాతంతో రెండవ ర్యాంకు , బి అంజలి 80 శాతం తో మూడవ ర్యాంకు మెకానికల్ ఇంజ నీరింగ్ విభాగం నుండి జి . మహేష్ 78 శాతం సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు. ప్రతిభకనపరిచినవిద్యార్థినీ విద్యార్థులను ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ,ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించాలని దిశానిర్దేశంచేశారు. ఇంజనీరింగ్ కళాశాల యందు అమలుపరుస్తున్న అకాడమిక్ , డిజిటల్ లైబ్రరీ, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్లేస్మెంట్ ట్రైనింగ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, వర్క్ షాప్స్ సెమినార్స్ వంటి అంశాలను ప్రామా ణికంగా చేసుకొని యు.జి.సి సంస్థ నుండి నాక్ బి ప్లస్ గ్రేడ్ గుర్తింపు రావడం గర్వకారణం అని వివరిస్తూ యు. జి. సి అటానమస్ ప్రక్రియను వేగవంతం చేశామని తద్వారా ఆధునిక శాస్త్ర, సాంకేతిక అంశాలు విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని అభిప్రాయ పడ్డారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులనుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభా గాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతిశుభహాన్,ఎలక్ట్రానిక్స్అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి కరుణాకర్ , మెకానికల్ విభాగాధిపతిశ్రావణ్ అధ్యాపకులు అభినందించారు.

# శ్రీ భుజగేశ్వర దేవాలయంలో శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

## వేకువజామునే బారులు తీరిన భక్తులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని శ్రీ భుజంగేశ్వర దేవా లయం రాఘవ రాజపురంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో గురువారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేలాది మందిభక్తులు శివాలయాల్లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు పట్టణంలోనిశివాలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయం వద్ద బారులు తీరి శివనామస్మరణతో భుజంగేశ్వర దేవాలయములో పూజా కార్యక్ర మాలను నిర్వహిం చారు. ముఖ్యంగా మండలములోని పలు గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు రావడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఉంగరాల బ్రదర్స్ , కొప్పరపు అరవింద్, నవీన్, హేమ రాజ్ లు చక్కటిఏర్పాట్లనుచేశారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు అల్పాహార విందు, మధ్యాహ్న భోజనం, మజ్జిగ తదితర ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి లోటు లేకుండా చేయడంలో ఈ ఏడాది మహాశివరాత్రి కానుకగా భుజంగేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారికివేకువజామునఏకాదశ రుద్రాభిషేకాలు, ప్రత్యేక అలంకారంలో శ్రీ భువనేశ్వరిదేవిసమేత శ్రీ భుజంగేశ్వర స్వామి విగ్రహాలను అలంకరించి స్వామివారి ప్రసాదాలను వచ్చిన భక్తులకు అంద జేశారు. అదేవిధంగా హర హర మహాదేవ శంభో శంకర అంటూ భారీ ఎత్తున నినాదాలు చేయడంతో ఒక్కసారిగా శివాలయం మార్మోగింది. అనంతరం రాఘవ రాజా పురం లోని శ్రీ భ్రమరాంబిక



మల్లికార్జునఆలయంలోపార్వతీ పరమేశ్వరులకళ్యాణంనిర్వహించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం అర్చకులుమల్లికార్జునశర్మ ఆధ్వర్యంలోప్రత్యేకపూజలు నిర్వహించారు.

# మడికయ్యల శివాలయంలో నిస్సార్ అహ్మద్ ప్రత్యేక పూజలు

## – తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ప్రధాన అర్చకులు టి.విశ్వేశ్వర ప్రసాద్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని మడికయ్యలలో వెలసిన శ్రీయోగభోగేశ్వర స్వామిని వైసీపీ మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ దర్శించుకున్నారు. ఇందులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు టి.విశ్వేశ్వర ప్రసాద్ ఆయనకు ఆశీర్వ చనాలు,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదిన వేడుకలను నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారన్నారు. భక్తులు కోరికలు తీర్చే కొంగు బంగారంగా పరమేశ్వరుడు ప్రసిద్ధి గడించారన్నారు. మహాశివుడి కృపాకటాక్షాలతో నియోజకవర్గంలోని ప్రజలంతా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామివారిని విశేషంగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండే స్వామి వారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారని,అందరికీ స్వామివారి దర్శనం భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మహేష్ బాబు,చిపిల్లి మల్లికార్జున రెడ్డి వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమోగిన నిత్య పూజ కోన





**సిద్ధవటం మేజర్ న్యూస్ :** కడప జిల్లా సిద్ధవటం మండలం వంతాటి పల్లె గ్రామ సమీపాన వెలసిన శ్రీ నిత్య పూజయ్య స్వామి కోన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. పంచలింగాల గుడి వరకు పలు వాహనాల ద్వారా చేరుకుని అక్కడ నుంచి కోనలో నడక మార్గాన నడుచుకుంటూ గుడికి చేరుకున్నారు. కోనంతా శివనామస్మరణంతో మారుమ్రోగింది. కొండపేటు కింద వెలసిన శ్రీ నిత్య పూజయ్య స్వామివారి మూలవిరాట్ ను పుష్ప మాలలతో సుందరంగా అలంకరించారు. ఉదయం 4-00 గం.ఎలకు స్వామివారి రుద్రాభిషేకము, అమ్మ వారికి అభిషేకము, కుంకుమార్చన, మహాని వేదన, మంగళహారతి, పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు సర్వదర్శనము,తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయం 10-35 ని.ఎల నుండి ముత్యాల తలంబ్రాలతో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత నిత్యపూజ స్వామివార్ల కళ్యాణ మహోత్సవము. అత్యంత వైభవంగానిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం స్వామివారి కళ్యాణం లడ్డును బహిరంగ వేలం నిర్వహించారు. భక్తులకు దాతలు భారీ అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు.







# గౌరీ సిద్దేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ,ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ముందుగా ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మికి స్వాగతం పలికిన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అంతేకకుండా ఓబులవారిపల్లి మండల పరిధిలోని పెద్ద ఓరంపాడు గ్రామం నందు వెలసిన గౌరీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి ఉత్సవాలలోలి భాగంగా ఆలయానికి విచ్చేసిన అరవ శ్రీధర్‌కి ముక్కా వరలక్ష్మి నీ మేళ తాళాలతో, అర్చకులు ఆలయకమిటీసభ్యులుస్వాగతంపలికారు. ఆలయంలో నిర్వహిం చిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ,వరలక్ష్మీని శాలువాతో సత్కరించివేదపండితులఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలోకూటమిప్రభుత్వంనాయకులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజంపేట పట్టణం సాయి నగర్ శివ దర్శన భవనములో ప్రజాపిత ఈశ్వరీయ బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం వారు ఏర్పాటుచేసిన ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈనెల 28 శుక్రవారం వరకు మూడు రోజులపాటు ఈ జ్యోతిర్లింగాలను భక్తులు సందర్శించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దేశవ్యాప్తంగా గల 12 జ్యోతిర్లింగాలు ఒకే చోట ఏర్పాటు చేయబడి భక్తులకు దర్శనం కావడంతో దర్శించి తరించి పులకిస్తున్నారు.

# మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## - శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రాలను సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మదనపల్లి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో సోమేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ఫణి శర్మ ఆహ్వానం మేరకు శివరాత్రి వేడుకలలోఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందువులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరికీశుభాకాంక్షలు తెలియజేశారు. దేశము, రాష్ట్రము,మదనపల్లి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పరమశివుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోతెలుగుదేశంనాయకులురామకృష్ణ ఆచారి, పూలమురళి,బెల్లెరెడ్డిప్రసాద్,జెసిబివేణు,నాదెళ్ల శివప్రసాద్,చిన్న మహేష్, ఎస్.ఏమస్తాన్,టిఎన్టియుసిఖాసీం,నాయిబ్రాహ్మణసంఘం మంజునాథ్, దొరస్వామికొత్తఇండ్లు,పెద్దసంఖ్యలో టిడిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివన్నామస్మరణతో మారుమోగిన శివాలయాలు

(మొదటి పేజీ తరువాయి)



అగ్రహారం శివాలయం నందు ఖాజీపేట సర్పంచుల సంఘం అధ్యక్షులు పైడేల శివరామిరెడ్డి దంపతులు, ఖాజీపేట ఎంపీటీసీ జంగిటిభార్గవి, శివప్రసాద్ దంపతులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో పూజలు, భజనలతో భక్తాదులు జాగరణ చేశారు. ఏడాది పొడుగునా ఏ పూజలూ చేయని వారు కూడా మహా శివరాత్రి నాడు ఈశ్వరుని ప్రార్థించి శివ సన్నిధి పొందినట్లు పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి. ఆఖరికి పాపాత్ములు కూడా శివరాత్రి రోజున అనుకోకుండా నియమాలు పాటించినా సరే ముక్తి లభిస్తుంది అంటారు. ఈ మహాశివరాత్రి నాడు శివుణ్ణి స్మరిస్తూ చేసిన పుణ్యకార్యం చిన్నదైనా వంద రెట్లు ప్రతిఫలాన్ని ఇస్తుందనీ చిన్నపాప కార్యం అయినా వంద రెట్ల పాపఫలితాన్ని కలిగిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నాగనాదేశ్వరుని సన్నిధిలో దేవస్థానం వారు, ఆర్యవైశ్య కమిటీ వారు కోన దగ్గరే ఉన్న కాశీరెడ్డి నాయన ఆశ్రమం వారు భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. కొండపైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ తెలిపారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా విద్యుత్ శాఖ డిఈఈ రవీంద్ర శ్రీనివాసుల రెడ్డి, బాధ్య ఏఈఈ నాగరాజులు ఏర్పాట్లు చేశారు. ఖాజీపేట సిఐ మోహన్ తమ సిబ్బందితో ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేశారు. హిందువుల ముఖ్యమైన పండుగల్లో మహా శివరాత్రి ఒకటి. ఏటా మాఘ మాసంలో కృష్ణ పక్షంలో వచ్చే చతుర్దశిని మహా శివరాత్రిగా జరుపుకుంటాం. ప్రతి నెలా కృష్ణ చతుర్దశి నాడు మాస శివరాత్రి వస్తుంది. కానీ మాఘమాసంలో వచ్చే మాస శివరాత్రే మహా శివరాత్రి. మాఘ మాస కృష్ణపక్ష చతుర్దశి రోజు అయిన ఈ శివరాత్రి నాడు చంద్రుడు ఆరుద్ర యుక్తుడై ఉండగా శివపార్వతుల కళ్యాణం జరిగిందని శివ పురాణం ఉవాచ. మహాశివరాత్రి పర్వదినాన్ని అత్యంత విశిష్టమైనదిగా, పరమ పవిత్రమైనదిగా భావిస్తారు. శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్నీ నశిస్తాయని, ముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. మహాశివరాత్రి పర్వదినాన ఖాజీపేట మండలంలో నాగనాదేశ్వర కోనలోని పరమశివునికి, అగ్రహారం గ్రామం లోని పురాతన శివాలయంలోని శివునికి వేకువజామునుండే, అభిషేకాలు మొదలయ్యాయి. లింగాష్టకం, శివ పంచాక్షరి, రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి. భక్తుల పాలిట కల్పతరువు అయిన శివునికి ఈ శివరాత్రి విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరిపారు. శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. అగ్రహారం శివాలయం నందు ఖాజీపేట సర్పంచుల సంఘం అధ్యక్షులు పైడేల శివరామిరెడ్డి దంపతులు , ఖాజీపేట ఎంపీటీసీ జంగిటి భార్గవి , శివప్రసాద్ దంపతులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో పూజలు , భజనలతో భక్తాదులు జాగరణ చేశారు. ఏడాది పొడుగునా ఏ పూజలూ చేయనివారు కూడా మహా శివరాత్రి నాడు ఈశ్వరుని ప్రార్థించి శివ సన్నిధి పొందినట్లు పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి. ఆఖరికి పాపాత్ములు కూడా శివరాత్రి రోజున అనుకోకుండా నియమాలు పాటించినా సరే ముక్తి లభిస్తుంది అంటారు. ఈ మహాశివరాత్రి నాడు శివుణ్ణి స్మరిస్తూ చేసిన పుణ్యకార్యం చిన్నదైనా వంద రెట్లు ప్రతిఫలాన్ని ఇస్తుందనీ చిన్నపాప కార్యం అయినా వంద రెట్ల పాపఫలితాన్ని కలిగిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నాగనాదేశ్వరుని సన్నిధి లో దేవస్థానం వారు మరియు ఆర్యవైశ్య కమిటీ వారు కోన దగ్గరే ఉన్న కాశీరెడ్డి నాయన ఆశ్రమం వారు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కొండపైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ తెలిపారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా విద్యుత్ శాఖ డిఈఈ రవీంద్ర శ్రీనివాసుల రెడ్డి , బాధ్య ఏఈఈ నాగరాజు లు ఏర్పాట్లు చేశారు. ఖాజీపేట సిఐ మోహన్ తమ సిబ్బందితో ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేశారు.

# అంబేద్కర్ విగ్రహం మొదటి వార్షికోత్సవం

**వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా ఆర్డిఓ**





పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట క్రిస్టియన్ లైన్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం మొదటి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు దళిత ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కోల ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో చెన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో, కోలా ప్రసాద్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కోలా ప్రసాద్ క్రిస్టియన్ లైన్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సంవత్సరం అయిందని ఆయన అన్నారు. దళితుల హక్కుల కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేసి ఉన్నారు. అంతకుముందుగా ఆర్డిఓ చెన్నయ్యను, కోలా ప్రసాదును దుశ్యాలు వాళ్ళతో పూలహారాలతో సత్కరించారు. నెల్లూరు వారు ప్రత్యేక పాటలతో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు ఎం అశోక్ బాబు, జిపి రాజేష్, మనోహర్, గంగయ్య ,మాణిక్యరావు, రవి, విజయ్ కుమార్, ఏసోబు, విలియం, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే ఉండాలి

కడప, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయమును అమరావతికి తరలించవద్దని కడపలోని ఉండాలని కడప ప్రెస్ క్లబ్ నందు పోస్టర్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ వైయస్సార్ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గోస్ పీర్ , సంజయ్ కాంత, సిరాజుద్దీన్, శీలం గంగయ్య, రఫీఖ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# సొంత గ్రామంలో కొలువైన శివ పార్వతులు

**దర్శనం చేసుకున్న ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి.మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి.**



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మహా శివ రాత్రి పర్వదినం సందర్భంగా తన సొంత గ్రామం మైలవరం మండలం కర్మలవారిపల్లె గ్రామంలో వెలసిన శివాలయం లో కొలువైన శివ పార్వతులను దర్శనం చేసుకున్నట్లు వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తన సొంత గ్రామంలో వెలసిన శివ పార్వతి పరమేశ్వరులను,తన కుతూరు,యమ్.వి.దివ్యశ్రీ, కుమారుడు యమ్.వి.నిహాల్ రెడ్డి లతో కలసి దర్శనం చేసుకుని శివుని అనుగ్రహం పొందినట్లు తెలిపారు.శివుని ఆశిస్సులతో గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి అని,పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలి అని వేడుకొన్నట్లు తెలిపారు.శివుని అనుగ్రహముతో సకాలంలో మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండించి ప్రతి రైతు సంతోషంగా ఉండాలి అని అన్నారు.శివ రాత్రి పర్వదినం సందర్భంగా గ్రామంలో కొలువైన శివ పార్వతి పరమేశ్వరులను, సుంకులమ్మ అమ్మవారిని,ఆంజనేయ స్వామి,నాగుల స్వామి ని దర్శనం చేసుకుని అనుగ్రహం పొందినట్లు తెలిపారు. తదుపరి గ్రామస్థుల అందరి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలు అందరూ కలసి భోజనాలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యమ్.సి.పుల్లారెడ్డి, గ్రామ పెద్దలు,ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# శివాలయం నందు స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం బ్రాహ్మణ వీధిలో వెలసిన అతి పురాతన శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు( శివాలయం) మహా శివరాత్రి సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మరియు వారి సతీమణి తులసిమ్మ లు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ మరియు సిబ్బంది మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు ఆలయ పూజారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, ఆలయ ముఖ్య సలహాదారులు మరియు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చిలేకాంపల్లె నాగేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు రాజారెడ్డి, చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శివనికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్న ప్రజలు

కలసపాడు మేజర్ న్యూస్ : దర్శనం కోసం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్న ఆలయ నిర్వాహకులు వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఎటువంటి సంఘటనలు జరగకుండా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కలసపాడు హెడ్ కానిస్టేబుల్ రామ గోవిందు కానిస్టేబుల్ ఓబులేసు తదితరులు బందోబస్తు నిర్వహించారు



# సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: వీరపునాయన పల్లి మండలం అనిమెల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి ఆలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి పరమశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం ప్రాంగణంలో వివాహాలు చేసుకునేవారికి సరైన వసతులు లేకపోవడంతో ఆయన తన సొంత నిధులతో నూతనంగా కళ్యాణ మండపాన్ని నిర్మించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. మహాశివరాత్రి రోజు పరమేశ్వరుని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందనీ సతీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సింగారెడ్డి రామచంద్రారెడ్డి, సింగారెడ్డి భరత్‌కుమార్‌రెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులకోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం




ఖాజీపేట, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించే శైవ ఆలయాల్లో ఒకటైన ఖాజీపేట నాగనాదేశ్వర స్వామి కోనలో భక్తాదుల కోసం ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అయేషా సుల్తాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు.. ఈ శిబిరాన్ని జిల్లా అడిషనల్ డియం హెచ్ ఓ డాక్టర్ సగిలి రవిబాబు పరిశీలించారు. ఆరోగ్య విస్తరణ అధికారి బి .నాగభూషణం, అరుణ కుమారి, సూపర్ వైజర్, శోభన్ బాబు, కృష్ణ ప్రియ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్టమల్లేశ్వరునికి ప్రత్యేక పూజలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ మట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి వైయస్ మనోహర్ రెడ్డి పరమ శివునికి పంచామృతాభిషేకాలు, పార్వతీదేవి అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రముఖులకు దృశ్యాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా పురపురముకులు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం వైసీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రసూల్, అంకాలమ్మ గుడి చైర్మన్ ప్రసాదు, ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీటెక్ రవి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీలోని శ్రీ మిట్ట మల్లేశ్వరస్వామి ఆలయంలో వేద పండితుల మధ్య పరమశివునికి ప్రత్యేక అభిషేక పూజలు అభిషేకాలు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆలయ నిర్వ హకులు బీటెక్ రవిని ఆలయ నిర్వపాకులు వేద పండితులు ఆహ్వానించి పరమ శివునికి పార్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్ రెడ్డి బిటెక్ రవిని దృశ్యాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ పరమశివుని దివ్య అనుగ్రహం ప్రజలందరికీ కటాక్షించాలని పార్థించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# చలివేంద్రం ప్రారంభించిన ఆర్టీసీ డిఎం



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణీకుల, విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు మంచి ఉద్దేశ్యంతో పోరుమామిళ్ల మండలంలోని కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ జి.వి.రమణ సహకారంతో ఉపాధ్యాయులు జి.శ్రీనివాసులు వరుసగా 6 వ సంవత్సరం కూలింగ్ యంత్రంతో కూడిన ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని బుధవారం బద్వేలు ఆర్టీసీ డిఎం నిరంజన్ ప్రారంభించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలతో రద్దీగా ఉండే బస్టాండ్ ఆవరణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామన్నారు. తన 35 సంవత్సరాల సర్వీసులో నీరు పోయుటకు ఒక వ్యక్తిని పెట్టి చల్లని మినరల్ వాటర్ అందించే పద్ధతిని ఎక్కడ చూడలేదని కొనియాడారు. ఈ వేసవి కాలంలో చలివేంద్రం ప్రజల దాహార్తిని తీర్చుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన నిర్వాహకులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, ప్రముఖ దంత వైద్యులు సునీల్ కుమార్ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు-బోస్, సిపిఐ నాయకులు, వెంగమాంబ స్కూల్ కరస్పాండెంట్ పుల్లపు నాయుడు,డిగ్రీ కాలేజీ లెక్చరర్ శోభన్ బాబు, అనేక యూనియన్లకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విశిష్టత కలిగిన ఆలయాల్లో ప్రత్యేక పూజలు

## గ్రామాల్లో మారుమోగిన శివారాధన



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఎంతో విశిష్టత కలిగిన పురాతన శివాలయాల్లో మహా శివరాత్రిని పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామాల్లో ప్రజలు మహిళలు శివారాధనచేసి స్వామివారి పూజా కార్యక్రమంలోపాలుపంచుకున్నారు తెల్లవారుజాము నుండి శివలింగాలకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు పూజలు జరిపారు ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైనవెల్లాల లోని పార్వతిసమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి కుందూనది ఒడ్డున ఉన్న శ్రీ సోమేశ్వర స్వామి సోమాపురంలో శ్రీ చక్రం కలిగిన శివాలయం టంగుటూరులోని పురాతన బాలా త్రిపుర సుందరి సమేత శ్రీసోమేశ్వర స్వామి, మడువంకశివాలయం,అర్కటవేముల గ్రామంలోని సోమనాదీశ్వరాలయం, తదితరాలయాల్లో ఘనంగా మహా శివరాత్రి వేడుకలను నిర్వహించారు ఆలయాల్లో శివనామస్మరణతో భజన సంకీర్తనలను ఆలపించారు.

# జగన్‌కి ప్రతిపక్ష హెూదా ఇవ్వడానికి అది అంగట్లో దొరికే వస్తువు కాదు

## నేను ఆడిగేవాటికి వైసీపీ నాయకులకు సమాధానం చెప్పే దమ్ముందా టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: జగన్‌కి ప్రతిపక్ష హెూదా ఇవ్వడానికి అది అంగట్లో దొరికే వస్తువు కాదు తెచ్చి ఇవ్వడానికి నేను అడిగే వాటికి వైసిపి నాయకులకు సమాధానం చెప్పే దమ్ము ఉందా అని పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి ప్రశ్నిస్తూ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా పత్రిక ముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ వారు మాట్లాడుతూ ఒక అబ్బాయికి అమ్మాయికి వివాహం జరిగిన తర్వాత మొదటి కలయికలో అబ్బాయి ఆన్ ఫిట్ అని అమ్మాయి బయటకు వచ్చి వారి తల్లిదండ్రులకు చెప్పితే మద్యే మార్గంగా ఆ వివాహబందం తెగిపోతుంది. అబ్బాయి తల్లిదండ్రులు వివాహాన్ని మేము ఘనంగా జరిపించినాం అంటే ప్రయోజనం ఉండదు నేను ఘనంగా వివాహం జరిపించ నాకు ఆ అమ్మయినే కావాలంటే ఎలా కుదురుతుంది జగన్ ప్రతిపక్ష హెూదా అలాంటిదే నువ్వు ప్రతిపక్ష హెూదాకు కూడా ఆన్ ఫిట్ అని ప్రజలే తీర్పు ఇచ్చారని ఇప్పటికైనా ప్రతిపక్ష హెూదా పగటి కలలు మానుకుంటే మంచిదని హితువు పలికారు.

# ముదిరాజ్ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కడప, మేజర్‌న్యూస్ : నందిమండలంలో కొండగంగమ్మ గుడి వద్ద ముదిరాజ్ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి బాబు కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, అన్నం పరబ్రహ్మ స్వరూపం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు బంధుమిత్రులకు కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రతి సంవత్సరం ఏంతో ఘనంగా నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎన్ని ఆటంకాలు వచ్చినా ఇలాగే నిర్వహించాలని నా వంతు నేను సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ముదిరాజ్ అన్నదాన కమిటీకి మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగమయ్య, చిన్నబి, బయన్న, రెడ్డయ్య, పుల్లయ్య,అల్లు. శ్రీనివాసులు,నూతి మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ప్రత్యేక పూజలు

## సర్పంచ్ యనమల సుధాకర్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల చెరువు కట్టపై వెలసిన శ్రీ కాలభైరవ స్వామి గుడిలో మహాశివరాత్రి సందర్భంగా రాయల సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధనిశెట్టి ఓబయ్య, రమణ, పురం శ్రీనివాసులు, ఎక్స్ ఆర్మీ శీను తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఫ్యాన్సీ దుకాణం దగ్ధం

## దాదాపు 20 లక్షల ఆస్తి నష్టం





పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని మెయిన్ బజార్లో ఉన్న మిట్ట ఫాన్సీ స్టోర్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది పులివెందుల పట్టణానికి చెందిన మిట్టా చంద్రశేఖర్ మిట్ట ఫ్యాన్సీ స్టోర్ ను నడుపుతున్నాడు. అయితే బుధవారం ఉద యం ఎనిమిది గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దుకాణంలో మంటలు చెలరేగాయి. దీంతో మూడంతస్తుల దుకాణంలో ఉన్న ప్లాస్టిక్ వస్తువులు తోపాటు ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. దుకాణంలో నుంచి దట్టమైన పొగలు వస్తున్నడంతో స్థానికులు గుర్తించి ఫైర్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఫైర్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. మంటలు అధికంగా వస్తున్నడంతో వేంపల్లి, యుసిఐఎల్ ఫైర్ అధికారులకు సమాచారం అందించగా వేంపల్లి ఫైర్ అధికారి శివరాం రెడ్డిలు మంటలు ఆర్పే ప్రయత్నాన్ని చేపట్టారు. దుకాణంలో గ్యాస్ సిలిండర్‌లు ఉన్నాయని చెప్పడంతో అవి ఎక్కడ పేలుతాయో అని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు మధ్యాహ్నం రెండు గంటల సమయానికి మంటలను అదుపు చేశారు .అప్పటికే దుకాణం మూడంతస్తులలో ఉన్న సుమారు 20 లక్షల విలువ చేసే వస్తువులు కాలి బూడిద అయ్యాయి. అంతేకాకుండా దుకాణంలో ఉన్న నగదు, బంగారం అగ్నికి ఆహుతి అయ్యిందని దుకాణ యజమాని మిట్టా చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వం బాధితుడిని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు

**బాధితుడిని పరామర్శించిన ము న్సిపల్ ఇంచార్జ్, చైర్మన్‌లు**

పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న మిట్టా ఫ్యాన్సీ దుకాణంలో మంటలు చెలరేగాయని తెలుసుకున్న మున్సిపల్ ఇంచార్జ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ డా వరప్రసాద్, పులివెందుల వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని బాధితున్ని పరామర్శించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు

# వైయస్సార్ రాజారెడ్డి వైద్యశాలను ప్రారంభించిన వైయస్ జగన్



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందులలో వైయస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యాధునిక కంటి వైద్యశాలను వైయస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ల చేతుల మీదుగా ప్రారంభించారు. వైయస్ఆర్ ఫౌండేషన్ స్థలం సమకూర్చడంతో పాటు సుమారు రూ.10 కోట్లు వెచ్చించి రాజారెడ్డి కంటి ఆస్పత్రికి నూతన భవనం నిర్మించి, అందులో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో గత కొన్ని దశాబ్దాలుగా రాజారెడ్డి ఆస్పత్రి సేవలు అందిస్తోంది. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ఆస్పత్రిలో లోనే పని చేసి రూపాయి వైద్యుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే.. ఈ ఆస్పత్రిని ఇప్పుడు అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దారు. ఆసుపత్రిలో రోజుకు 5 వేల ఆపరేషన్లు చేయగల అత్యాధునిక సదుపాయాలు, సామర్థ్యం కలగని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి ఇతర వైకాపా నాయకులు కార్యకర్తలు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

## కన్నుల పండుగగా బండలాగుడు పోటీలు అలరించిన కోలాట భజన బృందాలు





చక్రాయపేట, మేజర్‌న్యూస్: చక్రాయపేట శ్రీరాచరాయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణాన్ని జరిపించారు. ఉదయం 9.30 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,మండల పూజలు, పంచసూక్త హోవనము, రుద్ర హోవనము నిర్వహించారు. మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణాన్ని గండికోవూరుకు చెందిన సుబ్బిరెడ్డి గారి చిన్న దస్తగిరి రెడ్డి మునికుమారి దంపతులు జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పరవశించిపోయారు. భక్తులు శివ పార్వతులకు ఓడి బియ్యం సమర్పించుకున్నారు. అనంతరం మల్ రెడ్డి మురళీధర్ రెడ్డి, అమరావతి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆలయ సమీపంలో కోలాట చెక్కభజనలతో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. బండలాగుడు పోటీలను కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిది తులసి రెడ్డి ప్రారంభించారు. మొదటి బహుమతిని పెండ్లిమర్రి మండలం బాలయ్య గారి పల్లి కు చెందిన నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి కి చెందిన ఎద్దులు గెలుచుకున్నాయి. మొదటి మూడు బహుమతులకు నగదును దాసరి ఆంజనేయులు, తుమ్మలూరు గంగాధర్, కొనసాని రాజారెడ్డి లు గెలుపొందిన వాటికి నగదు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోపురి రామాంజనేయరెడ్డి,మాజీ చైర్మెన్ హరినాథ్ రెడ్డి బొజ్జ రంగారెడ్డి కమిటీ సభ్యులు పెంచలయ్య, ఫోటో స్టూడియో ఈశ్వరయ్య, చిన్న దస్తగిరి రెడ్డిలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఇసుక చింతలపల్లి సుధాకర్ రెడ్డి, నరసింహ గౌడ్, రెడ్డెప్ప రెడ్డి, ఇందుకూరి శ్రీను, ఉరిమిండి శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ వీరభద్రస్వామి సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



చాపాడు, మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పివో డాక్టర్ పి.వి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ వారి విన్నపంతో మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అల్లాడుపల్లి వీరభద్ర స్వామి దేవాలయంలో విధులను నిర్వహించారు. ఆలయంలోని క్యూలైన్లను పర్యవేక్షించడం,భక్తులు తోపులాటలు లేకుండా నియంత్రించటం, వృద్ధులకు వికలాంగులకు సహాయం చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేస్తూ పోలీసు వారి సూచనలు మేరకు దేవుని సన్నిధిలో విధులు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేవుని సన్నిధిలో విధులు నిర్వహించడంతో పివో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ విద్యార్థులతో ముచ్చటించి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని వాలంటీర్లకి మరియు పిఓపికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఎస్ వై ఎం కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ప్రోగ్రాం ఆఫీసర్ రవి కళ్యాణ్ తో కలిసి విధులు నిర్వహించారు.

# భక్తులతో కిక్కిరిసిన దుర్గా ఘవీ మల్లేశ్వర స్వామి ఆలయం





వేంపల్లె మేజర్ న్యూస్ :పట్టణంలోని పాపాగ్ని నది ఒడ్డున జనమేజయుని కాలంలో వెలిసిన శ్రీ దుర్గా గవిమల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పురస్కరించుకుని స్వామివారి దర్శనార్థం భక్తులు పోటెత్తారని ఆలయ చైర్మన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్ తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు దుర్భాక ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఉదయం 3గంటల నుండి స్వామివారికి పంచామృతాభిషేకం, అర్చన, మహామంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. పుష్పాలతో స్వామివారికి విశేష అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుండి క్యూ లైన్లలో వేచి ఉన్నారు.ఆలయాన్ని బంతి పూలమాలలతో సుందరంగా అలంకరించారు.అనంతరం వేంపల్లె పట్టణ పురవీధుల్లో తాళమేలాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ శివరాత్రి జాగరణ,ఉపవాసం ఎంతో మహిమాన్వితమైనదని అన్నారు. శివరాత్రి భారతీయులకు ఎంతో ప్రత్యేకమైన పండుగ అని, ఈ రోజు ప్రతి శివాలయంలో శివోహం అనే మాటలతో భక్తి పారవశ్యంలో మునిగిపోతారు. ప్రతి చోటా శివాభిషేకాలు,శివపార్వతుల కళ్యాణం, పురాణాల పారాయణ జరుగుతాయన్నారు. నిరాడం బరుడయిన శివుడు శివరాత్రి ఎంతో గొప్పగా పూజలు అందుకుంటాడు. ఇకపోతే శివరాత్రి రోజు ఉపవాసం, జాగరణకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు.శివరాత్రి రోజు చేసే ఉపవాసం,జాగరణలు ఎంత శక్తివంతమైనవో తెలిపే ఒక పురాణ కథ ఉందన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం



మైదుకూరు, మేజర్‌న్యూస్: శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నందు మహాశివరాత్రి పర్వదినం సందర్భముగా శ్రీ గోవిందమాంబ వీరబ్రహ్మేంద్ర స్వాముల వార్ల కళ్యాణ మహోత్సవము ఆలయ అభివృద్ధి కమిటీ మరియు మైదుకూరు మండల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం పెద్ద ఎత్తున భోజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు. సాయంత్రవేల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని ప్రత్యేక అలంకరణలో ట్రాక్టర్ పై గ్రామోత్సవానికి బయలుదేరాడు దారి పొడవునా కోలాటం నడుమ భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ కాయ కర్పూరం సమర్పించి ఆయన ఆశీస్సులు పొందుతున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మైదుకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ మరియు మైదుకూరు మండల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణం

బ్రహ్మనామస్మరణతో మారుమోగిన దేవాలయం - బ్రహ్మంగారి దర్శనానికి పోటెత్తిన భక్తులు
దేవాదాయ శాఖ తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన కదిరి డిప్యూటీ కమిషనర్
సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాల సమర్పించిన కందిమల్లయపల్లి పుర ప్రజలు
స్వామివారి దర్శనానికి వచ్చు భక్తులకు క్యూలైన్ లో మజ్జిగ పానకం పంపిణీ
భక్తులకు అన్ని ఏర్పాట్లను చేసిన ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ,మేనేజర్ ఈశ్వరయ్య చారి




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం సృష్టికర్త ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శివరాత్రి కళ్యాణ మహోత్సవ ఉత్సవాల్లో భాగంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రాతః కాలం నుండి సుప్రభాత సేవలు నామ కీర్తనలు ఉపనిషత్తు పారాయణం విశేష పూజలతో ప్రారంభం కాగా స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం పోటెత్తింది సర్వం బ్రహ్మనామ స్మరణతో ఆలయమంతా మారుమోగింది అనంతరం ఆలయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు కడప విద్యార్థులచే నృత్య ప్రదర్శన ఆకట్టుకోగా కర్నూలు వాస్తవ్యులు శ్రీమతి హరిప్రియ వారిచే సంగీత విభావరి కార్యక్రమంతో భక్తులు పులకించారు. అనంతరం గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవములకు ప్రభుత్వం లాంచన ప్రకారం దేవాదాయ శాఖ వారి తరపున కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంకాలం గ్రామ సాంప్రదాయం ప్రకారం కందిమల్లాయపల్లె పుర ప్రజలు సాంప్రదాయబద్ధంగా పాతూరు గ్రామం నుండి అచలానంద ఆశ్రమం మఠాధిపతులు శ్రీ విరజానంద స్వామి వారితో కలిసి కోలాట బృందంతో భాజా భజంత్రీలతో తరలివచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు సాయంత్రం 8 గంటల సమయం నుండి శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం స్వామివారి వంశస్థులు పూర్వపు మఠాధిపతుల కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి దంపతులు వీరభద్ర స్వామి దంపతులు వీరం భట్లయ్య దంపతులు దత్తాత్రేయ స్వామి దంపతులు చేతులు మీదుగా వేదమంత్రోచ్చారణ మధ్య సాంప్రదాయబద్ధంగా ఆలయ ప్రాంగణం లోని కళ్యాణ మండపం నందు వైభవోపేతంగా కమనీయంగా జరగక సుదూర ప్రాంతంలో నుండి వచ్చిన భక్తులు స్వామివారి కల్యాణం వీక్షించుటకు పెద్దటి ఎల్ఈడి తెరలను ఏర్పాటుచేసి భక్తులు స్వామివారి కళ్యాణం కనులారా చూసి తిలకించి స్వామివారి సేవలో తరించారు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రతి పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్యచారి దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలిస్తూ తగు జాగ్రత్తలు తీసుకున్నారు ప్రభుత్వ వైద్య సిబ్బంది వారి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు వచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



గాలివీడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం చంద్రబాబుకే సాధ్యమని ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాలివీడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతిన్నదని ప్రస్తుతం మన ముఖ్యమంత్రి ఆర్థి వ్యవస్థను గాడులో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామని తద్వారా కొంతవరకు వాటిని పరీక్షించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాయచోటి నియోజకవర్గం లో శాశ్విత మంచినీటి సౌకర్యం కల్పించడానికి 290 కోట్లతో వెలుగల్లు ప్రాజెక్టు నుంచి ఆరు మండలాలకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడానికి ప్రతిపాదనలు కూడా పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో త్రాగునీటి బోర్లు వేశామని తద్వారా కొంతవరకు నీటి సమస్యను పరిష్కరించామన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రజల దగ్గర నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, పూలకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకు మితిమీరిపోతున్న భూకబ్జాదారుల ఆగడాలు

- ఆక్రమణలను అడ్డుకున్న రెవెన్యూ సిబ్బందిపై వేట కొడవళ్లతో దాడికి యత్నం
- ప్రాణభయంతో పరుగులు తీసిన ఆర్ఐ,విఆర్వో - పోలీసుల రంగప్రవేశంతో పరారైన భూకబ్జాదారులు




మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : మదనపల్లె గ్రామీణ మండలం,తట్టివారిపల్లి పంచాయతీ సర్వే నెంబరు 1029లో 50 సెంట్ల ప్రభుత్వ స్థలం ఉంది.అందులో 4 సెంట్ల స్థలాన్ని చలపతి అనే వ్యక్తి ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారనే సమాచారంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) శేషాద్రిరావు,విఆర్ఓ ప్రసాద్ లు జేసీబీని తీసుకుని సంఘటన స్థలానికి వెళ్లారు.అక్రమ నిర్మాణాలను జేసిబీతో తొలగించే ప్రయత్నం చేయగా భూ కబ్జాదారుడైన చలపతి రెవెన్యూ సిబ్బందిపై పరుష పదజాలంతో అసభ్యకరంగా విరుచుకుపడ్డాడు.తన అనుచరులతో కలిసి ఆర్ఐ,వీఅర్ఓపై వేట కొడవళ్లు,కర్రలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు.అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు తీసుకొచ్చిన జెసిబి డ్రైవర్ గణేష్ పై దాడి చేశారు.జెసిబిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతో డ్రైవర్,రెవెన్యూ సిబ్బంది పరుగులు పెట్టారు. జేసీబీ డ్రైవర్ సీటు పూర్తిగా కాలిపోడంతో అద్దాలను ధ్వంసం చేసి భయానక వాతావరణాన్ని సృష్టించారు.సమాచారం అందుకున్న తాలూకా సిఐ కళా వెంకటరమణ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకోవడంతో దాడికి తెగబడిన చలపతి,ఆయన అనుచరులు పరారయ్యారు.మంటల్లో కాలిపోయిన జెసిబి ని స్టేషన్ కు తరలించారు.అర్ఐ శేషాద్రిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చలపతి అతని అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.సమాచారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ,వీఆర్ఓకు మద్దతుగా నిలిచారు.రెవెన్యూ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా అభ్యర్థిస్తామని విఆర్ఓ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# మాజీ సీఎంను కలిసిన కలసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ వైఎస్ఆర్ జిల్లా పులివెందులలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బడిగించల చంద్రమౌళి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి,ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. అనంతరం నాలుగు తరాల రైతు ఉద్యమ నేత రైతు బాంధవుడు ఈదల వెంకటాచలం నాయుడుని కలిసి అభినందించారు. రైతు ఉద్యమనేత వెంకటాచలం మాట్లాడుతూ తాను నాలుగు తరాల నుండి రైతు ఉద్యమాలను కొనసాగిస్తున్నామని రైతు ఉద్యమాలు ప్రారంభించి నప్పటి నుండి శరీరానికి చొక్కా, కాలికి చెప్పులు లేకుండా నడుస్తున్నానన్నారు.తన యావత్ ఆస్తిని రైతు ఉద్యమాలకే ఖర్చు చేశానన్నారు.తన చివరి శ్వాస వరకు రైతు సమస్యలపై పోరాడతానన్నారు. ఈ కార్యక్రమంలో సాన నరేష్, మునయ్య, భాష, తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్వరముతో మారుమోగిన శివాలయాలు



కలసపాడు మేజర్ న్యూస్ శివరాత్రి పండుగ సందర్భంగా కలసపాడు మండలంలోని శంఖవరంలోని ప్రాచీన శ్రీ భవాని శంకర స్వామిశంకవరంలోని ప్రాచీన శ్రీ వీరభద్ర స్వామిప్రాచీన శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణంశంకవరంలోని ప్రాచీన శ్రీ వీరభద్ర స్వామి వేకువజామున 4 గంటల నుండి మారుమరగుతున్న శివనామ స్వరం తో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి ముఖ్యంగా మండలంలోని ముదిరెడ్డిపల్లి దగ్గర ఉన్న లింగమయ్య స్వామి కలసపాడులోని శివాలయంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఆర్.జే.వెంకటేష్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ శైవక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన తంబళ్లపల్లి మల్లయ్య కొండలో వెలసిన శ్రీమల్లికార్జున స్వామిని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ బుధవారం దర్శించుకున్నారు. ఇందులో భాగంగా ఆయనకు ఆలయ అర్చకులు స్వామి వారి ఆశీర్వచనాలు,తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ దక్షిణ శ్రీశైలంగా ప్రసిద్ధిగాంచిన తంబళ్లపల్లె మల్లయ్య కొండ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ఇక్కడ వెలిసిన మల్లికార్జున స్వామి భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధిగాంచారని కొనియాడారు. స్వామివారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి అధికసంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారని,వారికి ఆలయ కమిటీ మెరుగైన సౌకర్యాలు కల్పించిందని కితాబునిచ్చారు. ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలు,అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట గండికోట గణేష్ టిడిపి నాయకులు ఉన్నారు.

# రామలమ్మ కాలువలో వాసవి క్లబ్ , వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** వాసవిక్లబ్ వనితక్లబ్ రైల్వేకోడూరు ఆధ్వర్యంలో రామాలమ్మ కాలవ దగ్గర ఉన్న శివాలయంలో మహాశివరాత్రి సందర్భముగా భక్తులు 1200 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సహకరించిన దాతలకు మరియు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన సభ్యులందరికీ వాసవి క్లబ్ వనితా క్లబ్ తరఫునకుటుంబసభ్యులందరితరపున పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదములు



# పార్టీకి చేసిన నిస్వార్థ సేవలకు లభించిన గుర్తింపు

**– వైకాపా మండల అధ్యక్షుడిగా ప్రదీప్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడిగా సి.ఆర్.చిన్నికృష్ణ నియామకం**





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం, బి.కొత్తకోట వైయ స్సార్సీపి మండల అధ్యక్షుడిగా ప్రదీప్ రెడ్డి,నగర పంచాయతీ అధ్యక్షుడిగా సి.ఆర్. చిన్నికృష్ణలను నియమిస్తూ పార్టీ అధిష్టానం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి వీరిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి, సి.ఆర్.చిన్నికృష్ణలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో మాకు పదవులు అప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. మండలం,నగర పంచాయతీ పరిధిలో వైసిపిని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని,2029లో వైఎస్ఆర్సిపిని అధికారంలోకి తీసుకొచ్చి, మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు. తమకు ఈ పదవులు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# మనుషులు మృతి చెందిన ప్రాంతంలోని ఏనుగులు సంచారం: రేంజర్ పిఏ శ్యాంసుందర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని వై కోట అటవీ సమీప ప్రాంతంలో మంగళవారం జరిగిన ఏనుగుల దాడిలో ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రైల్వే కోడూరు అటవీ శాఖ అధికారి పిఏ శ్యాంసుందర్ మాట్లాడుతూ మనుష్యులను ఎక్కడ త్రొక్కి చంపాయో అదే ప్రాంతము నందు ఏనుగుల మంద సంచరిస్తున్నాయని రేంజర్ శ్యాంసుందర్ తెలిపారు. ముఖ్యంగా గత ఈ ప్రాంతం నందు ఉన్న పురాతన వినాయకుడి



గుడి ప్రాంతం నందు అలంకరింపబడిన వస్తువులను రాళ్లను ఏనుగుల మంద దాడి చేసి పగలగొట్టినట్లు ఆయన తెలిపారు. ప్రాంతం నందు ఈ ప్రాంతం నందు కట్టుదిట్టమైన పోలీసు భద్రత, టాస్క్ ఫోర్స్ ,అటవిశాఖ అధికా రులతో కాపు కాస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అనుమతులు లేకుండా అటవీ ప్రాంతంలోకి ఎవరు రాకూడదన్న ఆదేశాలను రాజంపేట డిఎస్ ఓ జగన్నాథ్ సింగ్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతం నందు ఎవ్వరిని ఎక్కడికి వెళ్ళకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఇందులో టాస్క్ ఫోర్స్ అధికారి కృపానందం, రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు తోపాటు డిప్యూటీ రేంజర్ గురవయ్య, ఎఫ్‌బిఓలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామికి వైభవంగా రుద్రాభిషేకం

**– శ్రీసత్యనారాయణ స్వామి ఆలయ అర్చకులు ఫణితేజ శర్మ వెల్లడి**



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారంఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో స్థానిక చిప్పిలి గ్రామం, చిట్టిఅన్నవరంలో వెలసిన త్రిమూర్త్యాత్మక శ్రీఅనంత లక్ష్మీసమేత శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయం నందు విశేష పూజలు నిర్వహించారు. ఇందులోభాగంగా శ్రీఉమామహేశ్వర స్వామికి ఘనంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం మూలవర్లకు పంచా మృతాభిషేక కార్యక్రమం నిర్వ హించి, భక్తులకు తీర్థప్రసాదవితరణగావించారు. అదేవిధంగా సాయం త్రం నుండి రాత్రి వరకు మొత్తం నాలుగు యామాల అభిషేకాలు నిర్వహించు చున్నట్లు ఆలయ అర్చకులు ఫణితేజ శర్మతెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శివైద్యంరామకృష్ణశర్మ,వైద్యంలలిత రామకృష్ణ శర్మ,వైద్యం సుబ్బలక్ష్మమ్మ, ఆలయ వ్యవస్థాపక సభ్యుడుధర్మ కర్తలు మునిగోటి శ్రీనివాస శర్మ, మునిగోటి ఉమాలక్ష్మీశ్రీనివాసశర్మ, మహేశ్వరుల శివశంకర్, మహేశ్వరులయశోదమ్మ,శివశంకర్, వేదాంతం చంద్రశేఖర్, వేదాంతంసుచిత్ర చంద్రశేఖర్,అఖిల బ్రా హ్మణ సేవాసమాఖ్య అధ్యక్షుడు అక్షింతల కుమారస్వామి,భక్తాదులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఆలిండియా సీనియర్ సిటిజన్స్ జాతీయ మహాసభ

**– అసోసియేషన్ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ – రాజస్థానులోని పర్యాటక కేంద్రాలు సందర్శించినట్లు వెల్లడి**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుండి రాజస్థాన్ రాష్ట్రం ఉదయపూర్‌లో జరిగిన ఆల్ ఇండియ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ జాతీయ సమావేశం జాతీయ అధ్యక్షులు బదాని అధ్యక్షతన ఘనంగా ముగిసింది. రాజస్థాన్ గవర్నర్,రాజస్థాన్ వైస్‌ఛాన్సెలర్ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అలాగే అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ,వారి సతీమణి ధనలక్ష్మి,జాతీయ డిలీగేట్స్ డిస్టింగ్విష్డ్ ప్రతినిధిగా ఉదయపూర్ లో హాజరయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీని పునరుద్ధరించాలని అన్ని రాష్ట్రాల సీనియర్ సిటిజన్స్ ఏకగ్రీవంగా తీర్మానించారు. రైల్వే రాయితీని పునరుద్ధ రించాలని కోరుతూ జాతీయ స్థాయిలో నిరసన వ్యక్తపరిచారు. అనంతరం ముని గోపాలకృష్ణ,ధనలక్ష్మి, వెంకటరమణ, రమాదేవి,నారాయణ స్వామి,సిద్ధయ్య,రాజస్థాన్ లోని మౌంట్ అబు,ఉ దయపూర్ తోట,జైన మందిరం, మ్యూజియమ్,ట్రైడింగ్ జైపూర్, రాజస్థానులోని వివిధ ప్రాంతాలను,పర్యాటక కేంద్రాలను సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ తరపున అల్ ఇండియా రిటైర్డ్ ఎంప్లాయిస్‌అసోసియేషన్‌ప్రెసిడెంట్ శ్రీధర్, కాన్ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బదానికి వినతి పత్రాలు సమర్పించి రైల్వే రాయితీని కొనసాగించేలా చర్యలుతీసుకోవాలనికోరారు. 2007చట్టాన్ని జాతీయస్థాయిలోసక్రమంగాఅమలుపరచేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.





# నారాయణ తపవన ఆశ్రమంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంశ్రీ శ్రీ శ్రీ దత్తగిరి నారాయణమ్మ తపోవన అభయ అంజనేయ ఆశ్రమం, తిమ్మాయపాలెం క్రాస్ రోడ్, శివాలయం నందు శివరాత్రి శుభ దిన కార్యక్రమంలో భాగంగా ఈ యొక్క ఆశ్రమం నందు ఉదయం 6.00గంటల నుండి గౌరవ పెద్దలు శ్రీ శ్రీశ్రీ రామచంద్రయ్య గురువుగీతా పారాయణం భక్తి పాటలతో తదనంతరం అన్నదాన కార్యక్రమము జరుగుతుంది, అలాగే మధ్యాహ్నం మూడు గంటలకు రామ చంద్రయ్య గురువు శ్రీ శ్రీ శ్రీ నరసింహులు స్వామి గారిచే ఉపన్యాస కార్యక్రమంనకు పెద్ద ఎత్తున అభిషేక కార్యక్రమం జరగింది. భక్తమహాశ్రయలు చుట్టుపక్కల గ్రామాలు ముఖ్యంగా ఎం రాచపల్లి, కొత్తపల్లి చెర్లోపల్లి, అనుంపల్లి, రాజుగుంట, తిమ్మాయపాలెం,అగ్రహారం చిట్వేలి ప్రాంత ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# భక్తులకు మజ్జిగ పంపిణీ



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :**

మహాశివరాత్రి సందర్భంగా సిద్ధవటం మండలంలోని నిత్యపూజ కోన, కపర్దీశ్వర స్వామి కోన, జ్యోతి, సిద్ధవటేశ్వర స్వామిఆలయాలనుసందర్శించు భక్తులకు భాకరాపేట యువత ఆధ్వర్యంలో సిద్ధవటంభాకరాపేటప్రధాన రహదారిలోని జీవని వృద్ధాశ్రమం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలములో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది. దూర ప్రాంతాల నుంచి ప్రయాణించే భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది అని యువత తెలిపారు, దాదాపు వేల మందికి మజ్జిగ పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారుఈ కార్యక్రమంలో భాకరాపేట యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు


## మాజీ సిఎం వైయస్ జగన్‌ని కలిసిన వైసిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పులివెందులలోని పార్టీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ వైఎస్ ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా తన పై నమ్మకంతో పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్ష బాధ్యత అప్పగించినందుకు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి, వైయస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక సమస్యలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి అంశాలను మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి , వైయస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగా వారు స్పందిస్తూ త్వరలోనే ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్రత్యక్ష ఆందోళనకు కార్యక్రమాలకు సమాయత్తం కావాలని తెలిపినట్లు వారు తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఆర్‌సిడిఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి

### రెడ్ల సమస్యలను మాజీ సీఎం వైయస్ జగన్‌కు వివరించిన ఆర్సిడిఎస్ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి వైయస్సార్ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత రెడ్డి మరియు రఘునాథ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వాళ్లు మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి సమస్యల గురించి వివరంగా తెలపడంతో పాటు రెడ్లపై పెడుతున్న తప్పుడు కేసుల గురించి, రెడ్లు వైఎస్ఆర్ సీపీకి చేస్తున్న సేవలు గురించి, పేదల రెడ్ల స్థితిగతుల గురించి తెలియజేశారు. మరియు త్వరలో భారత మొట్టమొదటి స్వతంత్ర సమరయోధుడు శ్రీ ఉయ్యాల నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం అలాగే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కూడా కలిశారు. ఈ సందర్భంగా ఆర్సిడిఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈసారి రెడ్లంతా కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుంటామని, రెడ్లందరూ ఐకమత్యంగా సపోర్టు చేస్తాం అని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సర్వోత్తమ్ రెడ్డి వైయస్సార్ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత రెడ్డి మరియు రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక పులివెందుల శిల్పారామంలో బుధవారం శివరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంసిద్ సతీష్ రెడ్డి స్కూల్, వేంపల్లిలి వారి చిన్నరులచే శ్రీ శబరిష్ డ్యాన్స్ మాష్టర అధ్వర్యంలో వారి చిన్నారులచే శివరాత్రి పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఏకదంతాయ, వక్ర తుండాయ, బంగారా బంగారా, బోలా శంకర, గందసిరి వనమాల, ధన ధన.. ధన్ ధన ధన.. ధన్ ధన ధన ధనారె తదితర పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమీల దేవి, నృత్య శిక్షకుడు శబరిష్ ,పరిపాలనా అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోవు రోజులలో మళ్లీ జగనే సీఎం సీఎం అంటూ నినాదాలు

### ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన వైయస్ జగన్



పులివెందుల మేజర్ న్యూస్: రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల గుంత బజార్‌లోని వైయస్ రాజారెడ్డి నేత్ర వైద్య శాలను ప్రారంభించేందుకు వచ్చిన ఆయనకు సీఎం సీఎం అంటూ నినాదాలతో హోరెత్తించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు ఎల్వి ప్రసాద్ కంటి విజ్ఞాన వైయస్ రాజారెడ్డి వైద్యశాలను ప్రారంభించారు అనంతరం ఆయనను చూసేందుకు వచ్చిన భారీ జనాలు సీఎం అంటూ నినాదాలు. 2029 లో రాష్ట్రంలో ప్రభంజనం వైస్ జగన్మోహన్ రెడ్డి సృష్టిస్తున్నారని ఫోటోలతో వారు సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందరికీ ఆప్యాయంగా అభివాదన చేస్తూ పలకరించారు. చిన్నపిల్లలు చిన్నపిల్లలనుంచి వృద్ధులు మహిళలు ప్రజలు మిద్దెలపై నుంచి అడుగడుగ జగనన్న అంటూ వారు జగనన్న చూసేందుకు ఎగబడ్డారు. చిన్నపిల్లలు సైతం అడుగో జగన్మామయ్య అంటూ మిద్దెలపైకి ఎక్కి జగన్ చూసేందుకు భారీగా తరలివచ్చారు. ఒక్కరికి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానం చేస్తూ ముందుకు సాగారు ప్రజలందరూ కాబోయే ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక హామీ కూడా అమలు చేయలేదు మళ్ళీ నువ్వే రావాలి జగనన్న అంటూ నినాదాలు చేశారు.

## వద్దిరాలలోమహాశివరాత్రి పండుగ పర్వదిన సందర్భంగా శ్రీశ్రీ వద్దిరాల సుంకులమ్మ దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: మైలవరం మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలో వెలసిన అడిగిన వెంటనే వరాలను ఇచ్చే వద్దిరాల సుంకులమ్మ తల్లి దేవాలయందగ్గర మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని అమ్మవారి భక్తుల విరాళాలతో అన్నదాన కార్యక్రమం మరియు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు, అనగా కొళాటం, భజనలు, ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట సాయి ఫ్యూయల్ ( పెట్రోల్ బంక్ )ఓనర్ మాజీ సి ఆర్. పి.ప్ ఎస్పై కూరం ప్రభాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులులతో కలసి వద్దిరాలలో గ్రామంలో వెలిసిన అమ్మవారిని దర్శనం చేసుకుని సుంకులమ్మ అమ్మవారి అనుగ్రహం పొందినట్లు తెలిపారు.ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి అనేది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మరియు మార్చి మధ్య హిందువుల గౌరవార్థంగా జరుపుకునే హిందువుల పండుగని, హిందూ క్యాలెండర్ ప్రకారం ఈ పండుగను పాల్గొన్న చంద్రమాసం మొదటి అర్థ భాగంలో ప్రారంభమవుతుందన్నారు.ఇది హిందూమతంలో ఒక ముఖ్యమైన పండుగని ఇది జీవితంలో మరియు ప్రపంచంలో చీకటిని మరియు అజ్ఞానాన్ని అధిగమించడం జ్ఞాపకార్థం శివుని స్మరించడం మంచిదని సుంకులమ్మ తల్లిని దర్శించి అమ్మవారిని జ్ఞాపకం చేసుకోవడం ఉపవాసం ఉండటం మరియు నీతి,నిజాయితీగా ఉండి ఇతరులకు హాని కలి గించకపోవడం, దాతృత్వం సద్గుణాలను, ధ్యానించడం మంచిది అన్నారు.సుంకులమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని సుంకలమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. తదుపరి గ్రామస్తులు అందరి సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తధనంతరం గ్రామ ప్రజలందరితో కలిసి భోజనాలు చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుంకులమ్మ అమ్మవారి భక్తులు మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్సార్ ఒకేషనల్ కాలేజీ పైన చర్యలు తీసుకోవాలి

### మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థుల జీవితాలతో చెలగాటాలాడొద్దు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :కడప జిల్లా బద్వేల్ టౌన్ లోని డాక్టర్ వైయస్సార్ ఒకేషనల్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైయస్సార్ వోకేషనల్ కాలేజ్ బద్వేల్ నందు 2019 -2021 సంవత్సరంలో ఎం పి హెచ్ డబ్ల్యు మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ కోర్స్ చేసిన అభ్యర్థులకు అప్రెంటిషిప్ అప్లై చేసి ట్రైనింగ్ ఇప్పించాలని కాలేజీ యాజమాన్యాన్ని విద్యార్థులు అడుగుతున్న మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ సర్టిఫికెట్ ఇచ్చారు తప్ప ట్రైనింగ్ కి పంపలేదని అన్నారు. ట్రైనింగ్ పంపిస్తాము అదనపు డబ్బు చెల్లించాలని డబ్బులు కట్టించుకున్నటువంటి కాలేజీ యాజమాన్యం డబ్బులు తీసుకున్న తర్వాత విద్యార్థులను గాలికి వదిలేసి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ చేస్తే సర్టిఫికెట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి మాకు జాబ్ ఎలిజిబులిటీ కూడా వస్తుందని గత మూడు సంవత్సరాలుగా కాలేజీ కరస్పాండెంట్ సిద్ధమూర్తి మల్లికార్జున రెడ్డి గారిని అడిగి నప్పటికీ ప్రయోజనం లేక అనేక పర్యాయాలు వారిని బ్రతిమిలాడి కాళ్ల వేళ్ళపడి కాళ్లు పట్టుకున్న స్పందన లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ గారు తక్షణం బద్వేల్ లో ఉన్న డాక్టర్ వైయస్సార్ ఒకేషనల్ కాలేజీ పై చర్యలు తీసుకొని విద్యార్థుల జీవితాలను కాపాడాలని కోరారు. లేనియెడల జిల్లాలో ఉన్న ఒకేషనల్ కాలేజీ ల పైన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. సుభాషిణి, యు. మరియమ్మ, సి. అమ్ములు పాల్గొన్నారు.

## అంతిమ సంస్కరణలు మేమున్నాంటూ.. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలోని జింక కామెర్ల రజకుల్లాయి మరణించడంతో అంత్య క్రియలకు బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ ప్రెసిడెంట్ సుబహాన్, అహమద్ హుస్సేన్,వైస్ ప్రెసిడెంట్ బాలు, మునింద్ర, కృప అగ్ని షారోన్ మినిస్ట్రీ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్ష్మమ్మ, వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# ఉటుకూరు శివాలయంలో ఘనంగా శివరాత్రి మహోత్సవాలు

– వైభవంగా కామాక్షి సమేత నాగలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం – సాయంత్రం ఘనంగా గ్రామోత్సవం



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** భక్త కన్నప్ప జన్మస్థలం, శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యులు అవ్వగారి ఊరైన రాజంపేట మండలం ఉటుకురు



శివాలయంలో బుధవారం మహాశివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ శుద్ధి నిర్వహించి శివునికి పంచామృతాభిషేకం, ఉదయం 7 గంటలకు సహస్ర బిల్వార్చనతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా శివుని విగ్రహాన్ని ప్రత్యేక పులతో అందంగా అలంకరించారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. అనంతరం 10 గంటలకు ఘనంగా శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత శ్రీ నాగలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణాన్ని కనులారా తిలకించారు. కళ్యాణం అనంతరం 12 గంటలకు ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం 6 గంటల నుండి ఆలయంలో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చాందినీ రథం లో కామాక్షి సమేత నాగలింగేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులను వుంచి గ్రామంలో భారీగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో భారీగా ప్రజలు, భక్తులు పాల్గొని స్వామి వారికి కాయ, కర్పూరంసమర్పించారు. గ్రామోత్సవం అనంతరం రాత్రి 11 గంటలకు లింగోద్భవ అభిషేకాన్ని నిర్వహించి కార్యక్రమాలను ముగించారు.

